పోడుభూములను లాక్కోం

ప్రజాఉద్యమంగా హరితహారం

- మంత్రులు కడియం, జోగు రామన్న

నవతెలంగాణ-వరంగల్ ప్రతినిధి

పది ఎకరాల్లోపు పోడు చేస్తున్న సన్న, చిన్నకారు రైతుల భూముల్ని లాక్కునే ప్రసక్తే లేదని డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి, అటవీశాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. 10 ఎకరాలకు పైగా సాగుచేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అధికార పార్టీ వారైనా సహించేది లేదని తెలిపారు. హరితహారంపై మంగళవారం వరంగల్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్షాసమావేశం నిర్వహించారు. అనంతరం సర్క్యూట్ గెస్ట్‌హౌస్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో మంత్రులు మాట్లాడారు. ప్రభుత్వం పోడు రైతులకు వ్యతిరేకం కాదన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పోడు రైతుల్ని ఎలాంటి ఇబ్బందులూ పెట్టకుండా కలెక్టర్, అటవీశాఖ అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద కార్యక్రమం హరితహారాన్ని 3వ తేదీన ప్రారంభించనున్నట్లు తెలిపారు. చైనాలో రూ.800 కోట్లతో, బ్రెజిల్‌లో రూ.400 కోట్లతో మొక్కలు నాటగా తెలంగాణలో రూ.230 కోట్లతో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో నాలుగు లక్షల మొక్కలు నాటాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోనే 10 కోట్ల మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో హరిత రక్షణ కమిటీలు ఏర్పాటు చేసినట్లు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న అటవీశాఖ మంత్రి జోగు రామన్న

తెలిపారు. మొక్కలను రక్షించే బాధ్యత కమిటీలదేనన్నారు. 10 నుండి 200 ఎకరాల వరకు ఉన్న భూముల్ని బ్లాక్‌లుగా ఏర్పాటు చేసి ప్లాంటేషన్లు చేస్తామన్నారు. విలేకర్ల సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గద్దల పద్మ, ఎమ్మెల్యేలు వినయ్‌భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, శంకర్‌నాయక్ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు పాల్గొన్నారు.

కౌల్దార్లకు గుర్తింపు కార్డులివ్వాలి

- సారంపల్లి మల్లారెడ్డి

నవతెలంగాణ-వనపర్తిటౌన్

జిఓ 288 ప్రకారం కౌలు రైతులకు గుర్తింపుకార్డులివ్వాలని అఖిల భారత రైతు సంఘం ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి పట్టణంలో రైతులు, కౌలుదార్లు ఎదుర్కొంటున్న సమస్యలపై బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడాడారు. రాష్ట్రంలో కౌలుదార్లకు వ్యక్తిగత పూచీకత్తు మీద రుణాలివ్వాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 1,024 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, అందులో 800 మంది కౌలు దారులే ఉన్నారని పేర్కొన్నారు.

రైతుల కష్టాన్ని దళారులు దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ విద్య వ్యవస్థను రద్దుచేస్తామని చెప్పిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం ఆ మాటను మరచిందని పేర్కొన్నారు. అనంతరం సిపిఎం నాయకులు కె.రాఘవరెడ్డి మాట్లాడుతూ 'మిషన్' పనుల పేరుతో వేల కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు మింగేస్తున్నారని విమర్శించారు. రైతుల విషయంలో గత ప్రభుత్వాలు చేసిన అన్యాయమే ఈ ప్రభుత్వమూ చేస్తోందని పేర్కొన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జబ్బార్, నాయకులు ఎమ్.రాములు, మధు, శీను పాల్గొన్నారు.

హమాలీల ఆడపిల్లలకు స్కాలర్‌షిప్‌లు

- మార్కెట్ సెక్యూరిటీ గార్డ్స్ వేతనాలు పెంపు: మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మార్కెట్ యార్డుల్లో పని చేసే హమాలీల ఆడపిల్లకు స్కాలర్‌షిప్‌లు ప్రవేశపెడుతున్నట్లు మార్కెటింగ్ శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రకటించారు. మార్కెట్ కమిటీ కార్యదర్శులతో మంత్రి బుధవారం నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంటర్ చదువుతున్న వారికి రూ.2వేలు, డిగ్రీ చదువుతున్న వారికి రూ.3వేలు, పిజి చేసే వారికి రూ.5వేల చొప్పున స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని నిర్ణయిం చినట్లు మంత్రి వెల్లడించారు. అంతే కాకుండా గ్రూప్-1 మెయిన్స్ కోచింగ్ తీసుకునే వారికి రూ.50వేల సహకారం, సివిల్స్‌కు సిద్ధపడుతున్న అమ్మాయిలకు లక్ష రూపాయలు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. మార్కెట్ యార్డుల్లో పని చేసే సెక్యూరిటీగార్డ్స్‌కు ప్రస్తుతం ఇస్తున్న రూ. 6,700నుండి రూ.13,000వేలకు పెంచనున్నట్లు చెప్పారు.

నోటికాడి ముద్దను లాక్కోవద్దు

పోడు భూముల్లో హరితహారం వద్దు

- గిరిజనుల రైతుల వేడుకోలు
- కంచె ఏర్పాటు పేరుతో భూ స్వాధీనానికి సర్కారు కుట్ర
- కాళ్లు పట్టుకున్నా కనికరించని అధికారులు
- అక్రమ కేసులు, లాఠీ దెబ్బలు

(నవతెలంగాణ-వరంగల్ ప్రతినిధి)

వరంగల్ జిల్లాలోని సుమారు 40 వేల మంది పోడు రైతుల భూముల్ని హరితహారం పేరుతో లాక్కునేందుకు సర్కారు యత్నిస్తోంది. కాళ్లు పట్టుకున్నా అధికారులు కనికరించట్లేదు. అడ్డుకుంటే..ఫారెస్ట్ కార్యాలయానికి తీసుకెళ్లి లాఠీలు ఝళిపిస్తున్న పరిస్థితి. జిల్లాలోని 17 మండలాల పరిధిలో 342 గ్రామాల్లో పోడుభూములున్నాయి. 2006లో 32,775 మంది 84,617 ఎకరాలకు వ్యక్తిగత దరఖాస్తులు చేసుకున్నారు. 1,19,874 లక్షల ఎకరాలకు 1222 సామూహిక దరఖాస్తులొచ్చాయి. మొత్తం 2,04,491 ఎకరాలకు సంబంధించి హక్కు పత్రాలు ఇవ్వాలి. అయితే, అధికారులు 1,59,437 లక్షల ఎకరాలు పంపిణీ చేసేందుకు లబ్ధిదారులైన పోడురైతుల్ని గుర్తించారు. పంపిణీ మాత్రం కాగితాల్లోనే ఉంది. 43,302 మంది అర్హులైన వారికి హక్కుపత్రాలు ఇవ్వాల్సి ఉంది. దీనిపై గతంలో గిరిజన, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నగరంలోని ఫారెస్ట్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష నిర్వహించారు. ఆ సందర్భంలో డిఆర్‌సిలో చర్చించి జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన రెండేళ్ల కిందట కమిటీ వేశారు. ఇప్పటి వరకూ ఏ ఒక్కరికీ హక్కుపత్రమివ్వలేదు.

గూడురు మండలం ఊట్ల, మట్టెవాడ, కొంగరగిద్ద, నాయక్‌పల్లి, రాజనపల్లి, బొల్లపల్లి, చిన్న ఎల్లాపూర్, భూపతిపేట, బొద్దుగొండ, కొల్లాపూర్, దామరవంచ, అప్పరాజ్‌పల్లి గ్రామాల్లో 500 మంది పోడురైతులు 1200 ఎకరాల భూమిని పోడు చేస్తున్నారు. వీరి భూముల్లో ఫారెస్ట్ అధికారులు కంచె వేస్తూ భూముల్ని లాక్కుంటున్నారు. పాతమచ్చర్లలో 100 కుటుంబాలు ఉండగా 20 ఏళ్ల నుండి 150 ఎకరాల భూమిని సాగు చేస్తున్నారు. నాలుగు రోజుల నుండి వీరి భూములకు కంచె వేస్తున్నారు. అధికారుల్ని వేడుకున్నా వినిపించుకోలేదు. చివరకు గత్యంతరం లేక బుధవారం అటవీశాఖ మంత్రి జోగు రామన్న జిల్లాకు రావడంతో ఆయన్ను కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. ఒక్క పాతమచ్చర్లలోనే కాకుండా పోడుభూములున్న 17 మండలాల పరిధిలోని 342 గ్రామాల్లోనూ హరితహారం పేరుతో భూముల్ని లాక్కుంటున్నారు. ఫారెస్ట్ అధికారులు కంచె వేసిన తరువాత హరితహారంలో భాగంగా చెట్లునాటే అవకాశముంది.

పదెకరాల లోపు రైతుల్ని ఆదుకుంటాం : మంత్రి జోగు రామన్న

పదెకరాల లోపు పోడుచేసుకున్న రైతుల్ని ఆదుకుంటాం. వారి హక్కు పత్రాలిచ్చే విషయాన్ని పరిశీలిస్తాం. పోడుపేరుతో ఎస్టేట్లు ఏర్పాటు చేసుకున్న వారి విషయంలో ప్రభుత్వ పరంగా కఠినంగా ఉంటాం. మొదటగా ఫారెస్ట్ భూమికి కంచె వేస్తాం. కంచె లోపు పోడుభూములుంటే సాగుకు అవకాశమిస్తాం. దీనిపై అధికారులతో చర్చించి త్వరలోనే ప్రకటన చేస్తాం.

ఈ ఫొటోలోని మహిళ పేరు చాపల రత్నం(కోయ తెగ). ఈమెది వరంగల్ జిల్లా గూడురు మండలం పాత మచ్చర్ల. ముగ్గురు పిల్లలు. 20 ఏళ్ల క్రితం నుంచి ఏడెకరాల్లో చెట్టూ, పుట్టా తొలగించి పోడు చేసుకుంటున్నది. అటవీ శాఖ అధికారులు ఉన్నట్టుండి ఆమె భూమి చుట్టూ కంచె ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఆమె తీవ్ర ఆందోళనకు గురవుతోంది. 'భూ తల్లినే నమ్ముకుని బతుకుతున్నం. నోటికాడి ముద్దను లాక్కోవద్దు.'

ఈ ఫొటోలోని సనప వీరస్వామిదీ పాత మచ్చర్లే. 1991 నుండి ఐదెకరాలను పోడు చేస్తున్నాడు. మండలంలో 56 మంది పోడు రైతులకు హక్కు పత్రాలిచ్చే జాబితాలో ఈయనది 51వ నెంబర్. అయితే ప్రస్తుతం ఆ భూమిని అటవీశాఖ అధికారులు సాగు చేయనివ్వట్లేదు. హరితహారం పేరిట ఆయన సాగు చేసుకుంటున్న భూమి చుట్టూ కంచె వేస్తున్నారు. దీంతో ఆయన కుటుంబం రోడ్డున పడే పరిస్థితి.

కెజి టు పిజి విద్య అమలు హర్షణీయం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వచ్చే ఏడాది నుండి కెజి టు పిజి ఉచిత విద్యను అమలు చేస్తా మని సిఎం కెసిఆర్ ప్రకటించడం పట్ల రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు జానకి రాములు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

అక్రమాలపై న్యాకో అధికారుల ఆగ్రహం

ఆడిట్ తనిఖీలో విస్తుగొలిపే నిజాలు

- అధికారులకు మెమోలు జారీ
- 4న సమాధానం చెప్పాలంటూ హుకుం
- రంగంలో దిగిన దళారులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ విభాగంలో అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తుండటంతో సంబంధిత అధికారులకు మెమోలు జారీ అయ్యాయి. ఎపి శాక్స్‌లో నిధుల గోల్‌మాల్‌పై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఇటీవలే కేంద్రం నుండి ఆడిట్ అధికారులు తనిఖీ నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చారు. గత కొన్ని రోజులుగా కోఠిలోని ప్రధాన కార్యాలయంలో అన్ని కాంపోనెంట్లలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. టిఐ డివిజన్, బ్లడ్‌సేఫ్టీ, ఐఇసి, సిఎస్‌టి, బిఎస్‌డి, ఇతరత్రా డివిజన్లలో గతంలో ఖర్చు చేసిన పాత బకాయిలన్నింటినీ పరిశీలించగా కోట్లాది రూపాయలు పక్కదారి మళ్లినట్లు కేంద్ర ఆడిట్ బృందం గుర్తించినట్లు సమాచారం. ముఖ్యంగా టిఐ ఎన్‌జిఒల్లో జిల్లా అధికారి సంతకాలు లేకుండా బిల్లులు మంజూరు చేసి నిధులు దారి మళ్లించినట్లు స్పష్టమైన ఆధారాలు లభించినట్లు సమాచారం. ముఖ్యంగా అన్ని డివిజన్లలో గత ఆర్థిక సంవత్సరం మంజూరు చేసిన నిధుల్లో దాదాపు సగం వరకు లెక్కలు తారుమారు కావడంతో సంబంధిత జాయింట్ డైరెక్టర్లు, ఫైనాన్స్ అధికారులపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అక్రమాలపై ఈ నెల 4వ తేదీలోపు సమాధానం చెప్పాలంటూ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. ఒక వేళ మెమోలపై స్పందించకపోతే కొంత మంది అధికారులపై వేటుపడే అవకాశం ఉందని, శాక్స్‌లో జరిగిన అవినీతి అవకతవకలపై పూర్తి స్థాయి విచారణ చేపట్టే అవకాశమూ లేకపోలేదని ఉద్యోగులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా కేంద్ర ఆడిట్ అధికారులు హుకుం జారీ చేయడంతో సంబంధిత అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆడిట్ అధికారులను ఎలాగైనా 'మేనేజ్' చేయాలంటూ ఎపి శాక్స్‌లో ఎలాంటి పదవులు, న్యాకో అప్రూవల్ లేకుండా పనిచేస్తున్న ఉద్యోగులను రంగంలోకి దించినట్లు సమాచారం. మరోవైపు ఎపి శాక్స్‌లో ఇంటర్నల్ ఆడిట్ పేరుతో తమ తప్పులు కప్పిపుచ్చుకోవడానికి అధికారులు అనుభవంలేని అకౌంటెంట్లను వాడుకున్నట్లు గుర్తించిన కేంద్ర విభాగం విశాఖపట్నం, ప్రకాశం, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఇంటర్నల్ ఆడిట్‌పై జరిగిన అవకతవకపై ఆధారాలు సేకరించారని తెలుస్తోంది. దీంతో సీరియస్‌గా స్పందించిన కేంద్ర ఆడిట్ బృందం శాక్స్‌లోని ఫైనాన్స్, జాయింట్ డైరెక్టర్లకు ఆ నెల 4వ తేదీలోపు సమాధానం చెప్పాలంటూ మెమోలు జారీచేసినట్లు తెలిసింది. కాగా ఎపి శాక్స్‌లో జరిగిన అక్రమాలపై రెవెన్యూ రికవరి యాక్టు ప్రయోగించాలని న్యాకో అధికారులు భావిస్తున్నట్లు తెలిసింది. అదే జరిగితే అక్రమార్కులు జైలు ఊచలు లెక్కించక తప్పదని ఉద్యోగులు గుసగుసలాడుతున్నారు.

గౌరవ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, నల్లగొండ

దావా నెం. 166/2014

మధ్యన :
పి. శ్రీనివాసరావు
..................వాది
ఎదిరి
సి. హెచ్. హరికృష్ణ ప్రసాద్
..........ప్రతివాది

టు,
ప్రతివాది : సి.హెచ్. హరికృష్ణప్రసాద్, తండ్రి : వెంకటేశ్వర్‌రావు, వయస్సు : 52 సం॥లు, వృత్తి : సివిల్ కాంట్రాక్టర్, నివాసం : సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎదురుగా, చర్చి కాంపౌండ్, నల్లగొండ టౌన్. ప్రస్తుత నివాసం : ఇంటినెం. ఎంఐజి-39, 15-31-76, రోడ్ నెం. 7, సాయితేజ వైన్స్ స్ట్రీట్, ధర్మారెడ్డి కాలనీ, కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు కాలనీ, హైదరాబాద్-500074.

సదరు పై దావా నీ నుండి రూ.9,22,838/-లు రాబట్టు నిమిత్తం నీపై వాది దావా వేసియుండెను. అట్టి దావాలో పలుమార్లు నీకు కోర్టు వారి నుండి దావా సమన్లు పంపినప్పటికీ నీకు ముట్టనందున సదరు ఈ పత్రికా ప్రకటన ద్వారా నీకు తెలుపుట ఏమనగా సదరు పై దావా నీ హాజరు నిమిత్తము ది.20-07-2015 నాడు ఉన్నది. కావున నీవు వాయిదా రోజు అనగా ది.20-07-2015 నాడు ఉదయం 10-30 గం॥లకు పై కోర్టు వారి ముందు హాజరై సదరు పై దావాలో నీ ఆక్షేపణలు ఏమయినా ఉన్నచో తెలుపుకోగలవు. లేని యెడల సదరు పై దావా నీ పరోక్షమందు తీర్మానించబడునని నీకిందు మూలముగా తెలుపనైనది.

కోర్టు వారి ఉత్తర్వులతో
నోట్ : వాయిదా తేది : 20-07-2015 ఉదయం 10.30 గం॥లకు.
కోర్టు : సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, నల్లగొండ.
వాది తరపు న్యాయవాది
సుదర్శనం రాంబాబు
మిర్యాలగూడ. సెల్ : 9948166139

విచారణకు పిలిస్తే వస్తాను

ఎసిబికి సండ్ర లేఖ

నవ తెలంగాణ, ప్రత్యేక ప్రతినిధి

తాను అనారోగ్యం నుంచి కోలుకున్నానని, విచారణకు ఎప్పుడు పిలిచినా వస్తానని పేర్కొంటు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఎసిబి అధికారులకు బుధవారం లేఖను పంపించారు. రాజమండ్రిలోని ఆసుపత్రిలో చికిత్సను పొందానని ప్రస్తుతం తాను ఆరోగ్యంగా ఉన్నానని తన లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖను పరిశీలించిన ఎసిబి అధికారులు ఒకటి, రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నారని తెలిసింది. నోటుకు ఓటు కేసులో తమ ముందు హాజరు కావాలంటు సండ్రకు ఈ నెల 16న ఎసిబి అధికారులు నోటీసు జారీ చేసిన విషయం తెలిసిందే.

బీడికార్మికుల 'జీవనభృతి'పై ఆంక్షలొద్దు

- సిఎంకు జీవన్‌రెడ్డి లేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీడి కార్మికుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన 'జీవనభృతి' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్‌పై ఆంక్షలు పెట్టి దాన్ని కుదించొద్దంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పెన్షన్ మంజూరిలో ప్రభు త్వం విధించిన ఆంక్షల వల్ల ఎంతో మంది అర్హులైన బీడి కార్మికులకు అన్యా యం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ముఖ్య మంత్రి కె చంద్రశేఖరరావుకు లేఖ రాశారు. ఒకే ఇంటి నెంబర్ కలిగి ఉండ డంతో బీడి కార్మికులకు పెన్షన్ మంజూరు చేయడం లేదని పేర్కొన్నారు. రేషన్‌కార్డుల ఆధారంగా బీడి కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. బీడి కార్మికురాలు పదవీ విరమణ పొందుటకు కనీస వయస్సు 50 ఏళ్లుకాగ ఇపిఎఫ్ పింఛన్ రావడానికి వయస్సు 58 ఏళ్లు నిబంధన ఉందని ఈ జీవన భృతి వర్తించడం లేదన్నారు. జీవనభృతిపై ఆంక్షలు విధించడంతో ఒక కరీంనగర్ జిల్లాలోనే దాదాపు ఒక లక్ష మంది బీడి కార్మికులు ఈ అవకాశాన్ని కోల్పోతున్నారని పేర్కొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలివ్వాలి

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు

నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయ కుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తోందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షు డు చుక్క రాములు అన్నారు. కార్మిక పోరుబాట బస్సు యాత్రలో భాగంగా బుధవారం మెదక్ జిల్లా జిన్నారం మండలంలోని బొల్లారం, బొంతపల్లి, గడ్డపోతారం పారిశ్రామిక వాడల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగుణంగా కార్మికులకు జీతాలను ఆయా సంస్థలు ఇవ్వట్లేదన్నారు. కార్మికులను శ్రమ దోపిడీ చేయడం ద్వారానే యజమాన్యాలు బలోపేతం అవుతున్నాయని తెలిపారు. 52 జిఓలు ప్రభుత్వం సంతకం పెట్టకపోవడంతో మునిగిపోతున్నాయని పేర్కొన్నారు. అన్నింటికీ బడ్జెట్ కేటాయిస్తున్న సిఎం రైతు ఆత్మహత్యలను పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి జూలై 6న అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట ధర్నాలు, 10న కమిషనరేట్లను ముట్టడిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

సహకరించకుండా విమర్శలా?

కిషన్‌రెడ్డిపై మంత్రి ఇంద్రకరణ్ ఆగ్రహం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'గోదావరి పుష్కరాల నిర్వహణకు కేంద్రం నుండి తగి నంత నిధులను విడుదల చేయించలేని వారు రాష్ట్ర ప్రభు త్వ పనులు బాగాలేవంటూ విమర్శిస్తారా?' అని దేవాదా యశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. పుష్కరాల నిర్వ హణకు సంబంధించి సలహాలు, సూచనలు ఇవ్వనివారు, పనులు నాసిరకంగా ఉన్నాయంటూ ఆరోపణలు చేయట మేంటని ప్రశ్నించారు. బుధవారం సచివాలయంలో విలే కరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... పుష్కరాలకు నిధుల విడుదల విష యంలో కేంద్రం తెలంగాణపట్ల వివక్ష చూపిందని విమర్శించారు. 480 కిలోమీటర్ల నదీ పరీవాహక ప్రాంత మున్న తెలంగాణకు రూ.50 కోట్లు కేటాయించి, 136 కిలోమీటర్ల పరివాహక ప్రాంతమున్న ఎపికి రూ.100 కోట్లు కేటాయించిందని తెలిపారు.



కేంద్రం నుంచి రూ, 300 కోట్ల సాయమందుతుందని తాము ఆశించామ న్నారు. ఈ అంశాలను కేంద్రమంత్రులు వెంకయ్యానా యుడు, దత్తాత్రేయకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏకరువు పెట్టామని తెలిపారు. పనుల విషయంలో లోపాలు తలెత్తితే... విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపిస్తామని చెప్పారు.లోపాలు న్యాయని తేలితే 10లోపు సరిదిద్దుతామని తెలిపారు.

80 శాతం పనులు పూర్తి

ఈ నెల 14 నుంచి 25 వరకూ గోదావరి పుష్కరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకుగాను రూ, 600 కోట్లు వెచ్చిస్తున్నామని తెలిపారు. నిజామాబాద్‌లోని కందకుర్తి నుంచి భద్రాచలం వరకూ 106 పుష్కర ఘాట్లు నిర్మిస్తు న్నామని చెప్పారు. ఇప్పటివరకూ 80 శాతం పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూసేందుకు కర్నాటక, మహారాష్ట్ర నుంచి 18 వేలమంది పోలీసు సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం 2,300 ఆర్టీసి బస్సులు, 84 ప్రత్యేక రైళ్లు నడుస్తాయని తెలిపారు. పుష్కరాలకు హిమాలయాల నుంచి నాగ సాధువులు కూడా వస్తున్నారని చెప్పారు. అర్చకులకు గుర్తింపుకార్డులు అందిస్తున్నామని తెలిపారు.

అందుబాటులో హెలికాప్టర్లు

భక్తుల సౌకర్యార్థం బేగంపేట విమానాశ్రయంలో రెండు హెలికాప్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బాసర, ధర్మపురి, కాళేశ్వరం, భద్రాచలంలో హెలీప్యాడ్‌లు ఏర్పా టు చేస్తున్నామని తెలిపారు. వీటిని వినియోగించుకోవాల నుకునేవారు ముందుగా బుక్ చేసుకోవాలని సూచించారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు & భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

సిటిఎన్ నం.18/సిఆర్ఎన్/ఇఎన్‌సి/డిసిఇ(ఆర్)/2015-16, తేది:29.06.2015

ఇంజనీరు-ఇన్-చీఫ్ (ఆర్&బి) రోడ్స్ & సిఆర్ఎన్ ద్వారా నల్గొండ జిల్లాలో 1 నాన్-ప్లాన్ పని కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ క్రింద ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు. టెండరుదారులు టెండరు షెడ్యూల్స్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చును మరియు తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది:09.07.2015న మ.3.30గం.ల వరకు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ఆర్&బి) రోడ్స్& సిఆర్ఎన్, నల్గొండ
DIPR No.838/CL/ADVT/1/1/2015-16

TCI FINANCE LTD.
money matters

రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నం.20, సర్వే నం.12, 4వ అంతస్తు, కొత్తగూడ, కొండపూర్, హైదరాబాద్-500 081. టెలి:+91 040 7120 4284, ఫ్యాక్స్: +91 040 2311 2318
E-mail: investors_tcif@gati.com | www.tcifl.in | CIN: L65910TG1973PLC031293

41వ వార్షిక సాధారణ సమావేశం, ఇ-ఓటింగ్ సమాచారము మరియు పుస్తకం ముగింపు తేదీల ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలియజేయుదినది ఏమనగా 41వ ఏజిఎం నోటీసులో పేర్కొన్నట్లుగా వ్యాపార నిర్వహణకు ప్లాట్ నం.20, సర్వే నం.12, గ్రౌండ్ ఫ్లోర్, కొత్తగూడ, కొండపూర్, హైదరాబాద్-500081 వద్ద మంగళవారం 28 జులై, 2015 ఉ.11.00గం.లకు కంపెనీ యొక్క 41వ వార్షిక సాధారణ సమావేశం (ఏజిఎం) నిర్వహించబడును.

వార్షిక రిపోర్టు మరియు 41వ ఏజిఎం యొక్క నోటీసును సభ్యులందరికీ పంపడమైనది. కంపెనీల చట్టం, 2013 యొక్క విభాగము 91 మరియు లిస్టింగ్ అగ్రిమెంట్ యొక్క క్లాజు 16ను అనుసరించి, కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు ఏజిఎం నిమిత్తం 21 జులై, 2015 నుండి 28 జులై, 2015 (రెండు రోజులతోకలిపి) ముగిసియుండును.

కంపెనీల (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20తో చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క విభాగము 108 అనుసరించి, లిస్టింగ్ అగ్రిమెంట్ యొక్క సవరించిన ("ది రూల్స్") మరియు క్లాజు 35బి ప్రకారము, ఎలక్ట్రానిక్ విధానము ("రిమోట్-ఇ-ఓటింగ్") ద్వారా 41వ ఏజిఎం వద్ద సభ్యులు వారి ఓటు హక్కును వినియోగించుటకు కంపెనీ ఏర్పాటుచేసింది మరియు కార్వీ కంప్యూటర్‌షేర్ ప్రైవేట్ లిమిటెడ్ ("కార్వీ") ద్వారా కల్పించినట్లు ఇ-ఓటింగ్ సర్వీసులు ద్వారా వ్యాపార నిర్వహణ జరుగును.

ఎ. రిమోట్ ఇ-ఓటింగ్ యొక్క ప్రారంభ తేది మరియు సమయం: గురువారం, 23 జులై, 2015 ఉ.9.00 గం.లకు
బి. రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు తేది మరియు సమయం: సోమవారం, 27 జులై, 2015 సా.5.00 గం.లకు
సి. కట్-ఆఫ్ తేది: మంగళవారం, 21 జులై, 2015
డి. కట్-ఆఫ్ తేది అనగా., 21 జులై, 2015 నాటికి వాటాలు కలిగియుండి మరియు సమావేశపు నోటీసు పంపబడిన తరువాత కంపెనీ యొక్క సభ్యునిగా మారిన ఎవరైనా వ్యక్తి, evoting@karvy.comకు అభ్యర్థను పంపించుట ద్వారా వారి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును. వారి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందుటకు సంబంధించి విపులంగా విధానంను సమావేశం యొక్క నోటీసులోకూడా అందుబాటులో ఉంటుంది, ఇది కంపెనీ యొక్క వెబ్‌సైట్ మరియు కార్వీ యొక్క వెబ్‌సైట్‌పై లభించును. ఇ-ఓటింగ్ కొరకు కార్వీతో సభ్యుడు ఒకవేళ ఇదివరకే నమోదై ఉంటే, అప్పుడు అతను/ఆమె రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు హక్కును వినియోగించుటకు ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను అతను/ఆమె ఉపయోగించుకోవచ్చు.
ఇ. 27 జులై, 2015 సా.5.00గం.ల తరువాత రిమోట్ ఇ-ఓటింగ్‌కు అనుమతించబడదు.
ఎఫ్. బ్యాలెట్ పేపర్ (పోల్) ద్వారా ఓటింగ్ సదుపాయాన్ని ఏజిఎం వద్ద కూడా అందుబాటులో ఉంటుంది. సమావేశానికి హాజరగు సభ్యులు, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఇదివరకు వారి ఓటును వినియోగించుకోనివారు, సమావేశంలో వారి హక్కును వినియోగించవచ్చును.
జి. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారు తమ ఓటు హక్కును వినియోగించుకున్న సభ్యులు కూడాను సమావేశానికి హాజరుకావచ్చును, కాని ఏజిఎం వద్ద మళ్ళీ ఓటింగ్‌కు అనుమతించబడరు.
హెచ్. ఎవరైనా వ్యక్తి, కట్-ఆఫ్ తేది నాటికి డిపాజిటరీల ద్వారా నిర్వహించబడుతున్న సభ్యుల రిజిస్టర్‌లో లేదా బెనిఫిషియల్ ఓనర్స్ యొక్క రిజిస్టర్‌లో రికార్డుకాబడిన పేరుగల వారు మాత్రమే, ఏజిఎం వద్ద రిమోట్ ఓటింగ్ అలాగే ఓటింగ్ సదుపాయాన్ని పొందు హక్కు కలిగియుందురు.
ఐ. 41వ ఏజిఎం యొక్క నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.tcifl.in మరియు కార్వీ కంప్యూటర్‌షేర్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.evoting@karvy.com పై అందుబాటులో ఉండును.
జె. ఏవేని విచారణల విషయంలో, సభ్యులు తరచుగా అడిగిన ప్రశ్నలు(FAQs) సరిచూసుకోవచ్చును మరియు సభ్యుల కొరకు రిమోట్ ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్ www.evoting@karvy.com యొక్క డౌన్‌లోడ్స్ సెక్షన్ వద్ద లభించును. టోల్ ఫ్రీ నం: 1800-3454-001ను సంప్రదించండి లేదా కార్వీ కంప్యూటర్‌షేర్ ప్రైవేట్ లిమిటెడ్, (యూనిట్ టిసిఐ ఫైనాన్స్ లిమిటెడ్), శ్రీ.మహ్మద్ మోసిన్ ఉద్దీన్, కార్వీ సెలెనీయం టవర్ బి, ప్లాట్ 31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రాంగుడ, హైదరాబాద్-500032; టెలి.: +91 40 6716 2222; ఫ్యాక్స్: +91 40 2300 1153 వారిని సంప్రదించవచ్చును.

for TCI Finance Limited
ప్రదేశం: హైదరాబాద్ లక్ష్మి శర్మ
తేది: 01.07.2015 కంపెనీ సెక్రటరీ

సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 (ది యాక్ట్) మరియు ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ లోని సెక్షన్ 13 (2) కింద నోటీసు

క్ర. సం.	రుణగ్రహీత(లు) పేరు మరియు చిరునామా(లు) (ఎ)	అప్పు మొత్తం (రూ.) (బి)	తాకట్టు ఆస్తి వివరాలు (సి)	బకాయివున్న మొత్తం (రూ.) (డి)
1.	1) మెసెస్. నవ్‌కార్స్ లైఫ్‌స్టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 2) మెసెస్. సునీత కోటకూర (అలియాస్ శ్రీమతి.పెర్నా కృష్ణ) 3) శ్రీ. ఎస్ రమేష్ (అలియాస్ శ్రీ.ముంబు రమేష్) -గ్యారంటర్ అందరూ ఉన్నది : 6-2-953/ఏ/103 మొదటి అంతస్తు, కృష్ణ ప్లాజా, ఖైరతాబాద్, ఆంధ్రప్రదేశ్ - 500 004 అందరూ ఉన్నది : 6-2-953/ఏ/106 & 107 మొదటి అంతస్తు, కుస్ హెండ్లై షోరూం, కృష్ణ ప్లాజా, ఖైరతాబాద్, ఆంధ్రప్రదేశ్ - 500 004 అందరూ ఉన్నది: ప్లాట్ నెం. 33, జవహర్‌నగర్ కాలనీ, పెండర్గాస్ట్ రోడ్, సికిందరాబాద్ (ఆంధ్ర) - 500003 అందరూ ఉన్నది: ప్లాట్ నెం.37-బి, సర్వే నెం.116, బి హెచ్ఇఎల్ ఎన్‌క్లేవ్, తోకట్టా గ్రామం, సికిందరాబాద్ కంటోన్మెంట్, సికిందరాబాద్. అందరూ ఉన్నది: ప్లాట్ నెం.37-ఏ, బి హెచ్ఇఎల్ ఎన్‌క్లేవ్, అక్బర్ రోడ్, కార్ఖండ్, సికిందరాబాద్. అందరూ ఉన్నది: ప్లాట్ నెం.7, ప్రియ సిటీ ఫేజ్-1, కాకాగూడ సికిందరాబాద్ (ఆంధ్ర)-500015	రుణ ఖాతా నం. HHEHYD00750036 12150000/- (ఒక కోటి ఇరవై ఒక లక్ష (లు) యాభై వేల రూపాయలు మాత్రమే)	ప్లాట్ నెం.37-బి, సర్వే నెం.116, బి హెచ్ఇఎల్ ఎన్‌క్లేవ్, తోకట్టా గ్రామం, సికిందరాబాద్, కంటోన్మెంట్, సికిందరాబాద్ (షెడ్యూల్ ఏలో అత చేసినట్లుగా వివరాలు పేర్కొనబడ్డాయి)	19.06.2015 నుంచి వాస్తవంగా డబ్బు చెల్లించేంత వరకు ఏడాదికి 16.30% చొప్పున తదుపరి వడ్డీతో పాటు 18.06.2015 నాటికి రూ. 11270601/- (ఒక కోటి పన్నెండు లక్షల డెబ్బ వేల ఆరు వందల ఒక రూపాయి మాత్రమే)

పైన పేర్లు ఇవ్వబడిన రుణగ్రహీత(లు) రుణ ఖాతాలో ఆర్థిక క్రమశిక్షణను పాటించడంలో విఫలమయ్యారు మరియు కంపెనీచే నిర్వహించే మామూలు వ్యాపార కోర్సులో తెలిపిందిమిటంటే నిర్వహించబడే ఖాతాల పుస్తకాల ప్రకారం, ప్రతి రుణగ్రహీత పేరుకు ఎదురుగా కాలమ్ 'డి' లో బకాయివున్న మొత్తం ఇవ్వబడింది. రుణగ్రహీత(లు) అప్పు మొత్తాన్ని తిరిగిచెల్లించడంలో పదేపదే విఫలమవుతున్న కారణంగా, రుణగ్రహీత(లు) యొక్క రుణ ఖాతాను నిర్దేశిత నిబంధనలకు లోబడి కంపెనీ దీనిని నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది. ప్రతి రుణగ్రహీత(లు)కు చట్టంలోని సెక్షన్ 13 (2) ప్రకారం రిజిస్టర్డు ఏడి పోస్టు ద్వారా నోటీసులు కూడా జారీచేయడమైనది.

పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుంచి 60 రోజుల లోపల అప్పటి వరకు అయిన వడ్డీ, ఖర్చులు మరియు చార్జీలతో సహా, పైన కాలమ్ డిలో సూచించబడిన చెల్లించవలసిన బకాయిలు మొత్తాన్ని చెల్లించడం ద్వారా కంపెనీ పట్ల ఉన్న అతని/ఆమె బాధ్యతలను పూర్తిగా నెరవేర్చవలసిందిగా పై రుణగ్రహీత(లు)ను కంపెనీ కోరుతోంది, అలా చెల్లించని పక్షంలో, పైన కాలమ్ 'సి'లో తెలియజేసిన తనఖా ఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు కంపెనీకి హక్కువుంది మరియు చట్టంలో కంపెనీకి లభించే ఎలాంటి ఇతర చర్యలను కూడా తీసుకుంటుంది.

కంపెనీ నుంచి ముందుగా లిఖితపూర్వక అనుమతి తీసుకుంటే తప్ప తనఖా ఆస్తిని ఏ విధంగానూ అన్యాక్రాంతం చేయకుండా (బదిలీచేయడం, విక్రయించడం, లీజుకు ఇవ్వడం లేదా ఇతరత్రా) లేదా తృతీయ పక్షానికి ప్రమేయం కల్పించకుండా లేదా ఈ ఆస్తితో లావాదేవీలు జరపకుండా నిలువరించడమైనదని రుణగ్రహీత(లు)కు వివరంగా తెలియజేయడమైనది. ఈ విషయంలో ఏమాత్రం ఉల్లంఘన జరిగినా ఏడాది వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా ఉభయ శిక్షలూ అనుభవించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

షెడ్యూలు - ఏ
(ఆస్తి వివరణ)
(మోర్టగేజ్డ్ ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తి)

ప్లాట్ నెం.37-బి, గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తు లో, సర్వే నెం. 116, కొలతలు 404 చదరపు గజాలు లేదా 337.745 చదరపు మీటర్లలో బి హెచ్ఇఎల్ ఎన్‌క్లేవ్, తోకట్టా గ్రామం, సికిందరాబాద్ కంటోన్మెంట్‌లో ఇంటిని నిర్మించడమైనది. దీని సరిహద్దులు

ఉత్తరం : ప్లాట్ నెం.37-ఏ
దక్షిణం : ప్లాట్ నెం.40
తూర్పు : ప్లాట్ నెం.38 & 39
పశ్చిమం : 40' విశాలమైన రోడ్

ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున, అధీకృత అధికారి
స్థలం: ఖైరతాబాద్ / సికిందరాబాద్ (ఆంధ్ర)

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు & భవనముల శాఖ
సవరణ

లేఖ సంఖ్య: ఇఇ/నిట్-10 అమెండ్‌మెంట్/ఆర్& బి/ఎన్‌జడ్‌బి/2014-15/490, తేది: 25.06.2015. రెఫరెన్స్ నం.1.టి/ఓ లెటర్ నం.ఇఇ/నిట్-10/ఆర్& బి/ఎన్‌జడ్‌బి/2015-16, తేది: 10.06.2015. టెండరు స్వీకరణకు చివరి తేది- నిట్‌లో ఉన్నట్లు: 29.06.2015 మ.3.30గం.లకు. ఇప్పుడు సవరణ- 06.07.2015 మ.3.30గం.లకు. పై నిట్ యొక్క ఇతర షరతులు & బిడ్ పత్రంలో మార్పులేదు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు (ఆర్& బి) డివిజన్, నిజామాబాద్.
DIPR No.832/CL/ADVT/1/1/2015-16

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు & భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ సవరణ ప్రకటన

ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఆర్& బి) స్టేట్ రోడ్స్, సిఆర్ఎన్: నిట్ నం.1415/డిసిఇ(ఆర్)/ఇఇ-ఆర్/డిఇఇ-4/ఎఇఇ-1/2014-15, తేది: 26.06.2015 సవరణ వివరాలు: ప్లాన్ స్కీమ్ క్రింద ఈ ఆఫీసు లేఖ నం.1415/డిసిఇ (ఆర్)/ఇఇ-ఆర్/డిఇఇ-4/ఎఇఇ-1/2015-16, తేది: 15.06.2015 ఆధారంగా ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం క్రింద వరంగల్ జిల్లాలో పన్నెండు పనుల కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడినవి ఇందుమూలంగా పరిపాలనా కారణాల వల్ల రద్దుచేయబడినవి.

సం/- ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఆర్& బి) తరపున, రాష్ట్ర రోడ్లు& సిఆర్ఎన్
DIPR No.831/CL/ADVT/1/1/2015-16